

నిర్మాణాలను వేగవంతం చేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న పేదలందరికీ గృహవసతి కల్పించాలన్న గృహనిర్మాణాలను వేగవంతం చేసి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్‌లోని చాంబర్లో జేసి ఎస్.వెంకటేశ్వర్, హౌసింగ్ పీడీ పద్మనాభం, ఇతర ఈఈ, డీఈలతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ మరో 15 రోజుల లోపల గహనిర్మాణాలు ప్రారంభం కానివి ఉండకూడదని, అదేవిధంగా స్టేజీల వారీగా పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు గహ నిర్మాణాలు చేయించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ అన్నారు. వివిధ నియోజకవర్గాలలో జరుగుతున్న పనులు గురించి సమీక్షించారు.

కార్మిక సమస్యలపై సమరశీల పోరాటాలు

సిఐటియు మహాసభ పిలుపు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కార్మిక సమస్యలపై సమరశీల పోరాటాలు సిఐటియు చిత్తూరు జిల్లా 8వ మహాసభ పిలుపునిచ్చారు. చిత్తూరుజిల్లా సిఐటియు 8వ మహాసభలు సోమవారం జిల్లా కేంద్రంమైన చిత్తూరులో పోరాటస్ఫూర్తితో ప్రారంభమైయ్యాయి. స్థానిక రైల్వేస్టేషన్ నుంచి ఎర్రజెండాలతో గాంధీరోడ్డు మీదుగా కార్మికులు భారీర్యాలీ నిర్వహించారు. ముందు వరసలో ఎనిమిది జెండాలతో మహిళలు నడవగా అంగన్వాడీ, ఆశా, సంఘమిత్ర, హమాలీ, పవర్‌ల్యూమ్, మిడేమీల్స్ కార్మికులు ఎర్రజెండాలను చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ నుంచి రెవెన్యూ అసోషియేషన్‌భవన్ వరకు సాగిన భారీ ర్యాలీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ నినాదాలు చేశారు. గత మహాసభ నుంచి 8వమహాసభ కాలంలో మృతిచెందిన అమర వీరులకు నివాళ్ళు అర్పించారు.





కార్మికుల భారీ ర్యాలీ





సభలో మాట్లాడుతున్న అజయ్ కుమార్, కందారపు మురళి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళిముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభ ఉపన్యాసం చేశారు. గత మూడు సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లాలో కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోగా కార్మికులు పోరాటాలను ఉక్కుపాదం తరచడానికి ప్రయత్నాలు చేయడం దారుణం అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు పెద్దఎత్తున పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. అనేక రకాల సమస్యలపై సమశీల పోరాటాలు నడపడం జరిగిందన్నారు. కార్మికుల సమస్యలపై పెద్దఎత్తున పోరాటం జరిగిందని పోరాట ఫలితంగా కూలిరేట్లు పెంచడం జరిగిందన్నారు. స్కీంవర్కర్ల వేధింపులపై సిఐటియు నిరంతరం పోరాటం చేస్తున్నదని తెలిపారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యాక్షులు అజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలో మార్పులు తీసుకొొచ్చి పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అదానిప్రదేశ్ మార్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసవేతనాల కోసం పోరాడుతుంటే రానున్న రోజుల్లో ఐదు, ఆరు నెలలకు మించి కార్మికుల పనిచేసేలా కొత్తగా తీసుకొొచ్చిన కార్మికచట్టాల్లో మార్పులు తీసుకొచ్చారని ఈచట్టాల ఆమోదానికి మన రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ఆమోదం తెలపడం సిగ్గుచేటన్నారు. ఈ మహాసభల్లో ఐదు రకాల సమస్యలపై తీర్మానాలు చేయడం జరిగింది. స్కీం వర్కర్లపై వేధింపులు మానుకోవాలని కార్మికులకు కూలి రేట్లు పెంచాలని జిల్లా పారిశ్రామిక అభివద్ధి కోసం కషి చేయాలని చింతపండు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని, గార్మెంట్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని తీర్మానం చేశారు. ఈ మహాసభల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి చైతన్య సిఐటియు జిల్లా నాయకులు సురేంద్ర, షకిల, మమత, గిరిధర్ గుప్తా, సుజిని, భువనేశ్వరిలతో పాటు వివిధ రంగాలకు చెందిన కార్మిక నాయకులు, కార్మికులు, స్కీమ్ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సభకు హాజరైన ప్రతినిధులు



స్పందన కార్యక్రమంలో విన్నతులు స్వీకరిస్తున్న నగర కమిషనర్

స్పందన వినతులపై వేగంగా స్పందించాలి

నగర కమిషనర్ డాక్టర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : 'స్పందన' కార్యక్రమంలో అందే వినతులపై శాఖాధిపతులు వేగంగా స్పందించి పరిష్కరించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా కమిషనర్ గతవారం అందిన వినతుల పరిష్కారంపై సమీక్షించారు. ప్రతి అర్జీకి సరైన కారణాలతో, సవివరమైన ఎండాస్మెంట్లు ఇవ్వాలన్నారు. సోమవారం నాటి స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ -2, టౌన్ ప్లానింగ్ -3, మెప్మా -1, హౌసింగ్ -1 చోప్పున మొత్తం ఏడు వినతులు అందాయి. సహాయ కమిషనర్ గోవర్ధన్, అధికారులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న అడిషనల్ ఎస్పీ జగదీష్

ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్పందన కార్యక్రమంలో 24 ఫిర్యాదులను జిల్లా అడిషనల్ ఎస్పీ జగదీష్ స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. సోమవారం జిల్లా ఏఆర్ పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి 24 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా జిల్లా అడిషనల్ ఎస్పీ జగదీష్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ అడిషనల్ ఎస్పీ గారు బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించేలా ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో మోసాలు-5, కుటుంభ తగాదాలు - 3, వేధింపులు -4, ఆస్తి తగాదాలు - 12 వచ్చినట్లు తెలిపారు.

బోయకొండ ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి- చౌడేపల్లె: రాష్ట్రంలో రెండో ప్రముఖ శక్తిక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీబోయకొండ గంగమ్మ దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. 38 రోజులకుగాను రూ.41,75,436 నగదు, 58 గ్రాములు బంగారు, 310 గ్రాముల వెండి ఆదాయం సమకూరినట్లు కమిటీ ఛైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ తెలిపారు. అలాగే శ్రీరణభేరి గంగమ్మ దేవస్థానం ఆదాయం రూ.29,465 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో బోయకొండ గంగమ్మ ఆలయ హుండీ ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు. కార్యక్రమంలో కార్యనిర్వ్హహణాధికారి చంద్రమౌళి, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణిమరాయల్, మోహన్, ఈశ్వరమ్మ, ఆలయ ప్రధాన అర్చకులు, మదనపల్లి ఇన్‌స్పెక్టర్ శశికుమార్, చౌడేపల్లి పోలీస్ సిబ్బంది, చౌడేపల్లి గ్రామీణ బ్యాంకు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



డీఆర్డీఏకి స్కాచ్ అవార్డులు ప్రదానం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లా గ్రామీణసంస్థ నిర్వహిస్తున్న వివిధ పథకాలకు ప్రతిష్టాత్మమైన రెండు స్కాచ్ సిల్వర్ అవార్డులు దక్కాయి. సోమవారం న్యూఢిల్లీలో ఈఅవార్డులను డీఆర్డీఏ పీడీ తులసి డిపిఎం వెంకటేషులకు స్కాచ్‌ప్రతినిధులు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణాభివద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆరు అవార్డులు అందగా అందులో చిత్తూరు జిల్లాకే రెండు అవార్డు దక్కడం విశేషం. దేశవ్యాప్తంగా గ్రామీణ అభివద్ధి మహిళా ఆర్థిక స్వాలంబన తదితర కార్యక్రమాలకు సంబంధించి ఈ అవార్డులకు సుమారు 100కు పైగా ప్రాజెక్టు పోటీపడ్డాయి. జిల్లాలో పొదుపు సంఘాలను జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ నిర్వహిస్తున్న పలు పథకాలను గ్రామీణప్రాంత మహిళలు తెలియజేస్తూ వారిలో ఆర్థిక సామాజిక రంగాలపట్ల చైతన్యాన్ని నింపుతూ, జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలచే నిర్వహించబడుతున్న మహిళా నవోదయం మాసపత్రికకు ఈ అరుదైన పురస్కారం తగ్గింది. డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉపాధి కల్పనామిషన్ ద్వారా గ్రామీణ యుద్ధయువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ వారి భవిష్యత్తుకు పునాది వేస్తున్న స్పీడ్ యాప్ సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ (ఉపాధి కల్పన మిషన్) కూడా ఢిల్లీకి చెందిన స్కాచ్ సంస్థ మరో సిల్వర్ అవార్డును అందజేసింది. చిత్తూరు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన రెండు అవార్డులు దక్కడం విశేషం. చిత్తూరు జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థకు ఏకకాలంలో రెండు అవార్డులు రావడం గర్వించదగ్గ విషయమని డిఆర్‌డిఏ పిడి తులసి తెలిపారు. న్యూఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ప్రధాన ఉత్సవంలో జేడీఎం సరితారెడ్డి, జిల్లాలా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ పాల్గొన్నారు. కలెక్టర్ హరినారాయణన్, సహాయ సహకారాలు డీఆర్డీఏ సిబ్బంది సమిష్టి కషి వల్లనే సాధ్యమైందని ఆమె వివరించారు. దీంతో మరింత బాధ్యత పెరిగిందని జిల్లాకే రెండు అవార్డులు దక్కడం జిల్లా డీఆర్డీఏకి గర్వకారణమని తెలిపారు.



న్యూఢిల్లీలో స్కాచ్ అవార్డు అందుకుంటున్న డిఆర్‌డిఎ పిడి తులసి

స్పందనకు 273 అర్జీలు



స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ పేర్కొన్నార. సోమవారం ఉదయం ప్రతి సోమవారం చిత్తూరు జిల్లాకలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్‌కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 273 అర్జీలు రాగా, ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 147, సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డు శాఖకు 15, హౌసింగ్ శాఖ 9, పంచాయత్‌రాజ్ శాఖకు 6, వైద్య, ఆరోగ్యశాఖ 3, పోలీస్‌శాఖ 5, ఇతరులు 23, అన్ రిజిస్టెడ్ పిటిషన్స్ ఆన్‌లైన్‌లో నమోదు కానివి(రేషన్ కార్డ్స్, పింఛన్లు ఇతరులు) 65, అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు జిల్లా కలెక్టర్, జెసి, డిఆర్‌ఓకి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలుగైకొని పరిష్కరించాల్సిందిగా జెసి, డిఆర్‌ఓను మరియు జిల్లా అధికారులను ఆదేశించారు. వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కొత్త మందుల తయారీపై ఫోకస్


రోగుల చికిత్స ధరతగ్గించాలి : డాక్టర్ చంద్రశేఖర్ నటరాజన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వేలూరులోని నరువి హాస్పిటల్స్‌లో సోమవారం రాజేశ్వరి అమ్మాళ్ స్మారక ఉపన్యాసం జరిగింది. యుఎస్ఎ, బోస్టన్‌లోని టఫ్ట్స్ యూనివర్సిటీ ఆఫ్ మెడిసన్ అనుబంధ ప్రొపెసర్ డాక్టర్ చంద్రశేఖర్ నటరాజన్ స్మారక ఉపన్యాసం చేశారు. వేలూరు ప్రభుత్వ కాలేజీ హాస్పిటల్ డీన్ డాక్టర్ తిరుమాల్ బాబు ప్రత్యేక ఉపన్యాసం చేశారు. నరువి హాస్పిటల్ చైర్మెన్ డాక్టర్ జీవి. సంపత్ తల్లి, వేలూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విఐటీ) వ్యవస్థాపక చాన్స్‌లర్ సతీమణి కే.రాజేశ్వరి అమ్మాళ్ స్మారకంగా ఈకార్యక్రమం నరువి హాస్పిటల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో సంపత్ అధ్యక్షోపన్యాసం చేస్తూ బస్సు రవాణా సంస్థకు యజమానురాలుగా ఉన్న తన తల్లి రాజేశ్వరి అమ్మాళ్ నిరాడంబరతకు నిదర్శనమని అన్నారు. జీవితం కూడా నిరాడంబరంగా సాగించారని తెలిపారు. దాతత్వం, దయగల స్వభావం కలిగి ఉండేవారన్నారు. ఎవరికి సహాయం కావాలన్నా తన సహకారం అందిచే వారన్నారు.

విద్యకు ప్రాధాన్యత.. డాక్టర్ సంపత్ మాట్లాడుతూ తన తల్లి విద్యకు ప్రాముఖ్యతను ఇచ్చేవారని అన్నారు. ఈ కారణంగానే తాను ఉన్నత విద్యలు చదువకున్నానని, ఇంత పెద్ద ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి తన తల్లి మార్గదర్శకత్వం, ప్రోత్సాహమే కారణమని అన్నారు.

పరిశోధనకు ప్రాముఖ్యత : డాక్టర్ చంద్రశేఖర్ నటరాజన్

డాక్టర్ నటరాజన్ తన ప్రసంగంలో రోగులకు అన్ని రోగాలకు సరైన చికిత్స అందజేయడం వైద్యులకు ముఖ్యమన్నారు. సైడ్ ఎఫెక్టులు లేని సరైన మందులను సూచించాలని తెలిపారు. రోగులు వారి రోగాలను క్రమంగా తగ్గించాలని తెలిపారు. ఇందులో భాగంగా పరిశోధనలను చేపట్టడం ముఖ్యమని, వ్యాధుల చికిత్సకు కొత్తమందులను ఆవిష్కరించాలని తెలిపారు. కొత్తగా కనుగొన్న అంశాలను మెడికల్ జర్నల్స్‌లో ప్రచురించి అందరికీ తెలియజేయడం అవసరమని అన్నారు. కొత్తడ్రగ్స్ కనుగొనడంలో మెడికల్ కాలేజీలు, డ్రగ్‌కంపెనీలు, పరిశోధకులు కలసి పని చేయాలన్నారు. కొనుగొన్న మందులను రోగులకు ప్రయోగాత్మకంగా అందజేసి, ఫలితాలను తెలుసుకుని, విస్తతం చేయాలన్నారు. తక్కువ ఖర్చుతో మందులను తయారు చేయాలన్నారు. నరువి హాస్పిటల్ వైస్ చైర్‌పర్సన్ అనితా సంపత్, జనరల్ మేనేజర్ నితిన్ సంపత్ కూడా పాల్గొన్నారు. నారాయణి హాస్పిటల్, రీసెర్చి సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. బాలాజీ, నర్సింగ్ కాలేజీ డీన్ డాక్టర్ తమిళరసి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గీతా ఇనియన్, తిరువళ్లూరు యూనివర్సిటీ బయోటెక్నాలజీ హెడ్, ప్రొఫెసర్ డాక్టర్ బాబు జనార్థనం, వేలూరు డీకేఎం ఉమెన్స్ కాలేజీ సెక్రటరీ టి.మణినాథన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పాల్‌హెన్రీ, నరువి హాస్పిటల్ మెడికల్ సర్వీసెస్ చీఫ్ డాక్టర్ అరవిందన్ నాయర్, మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ జాకబ్ జోస్ స్వాగతోపన్యాసం చేయగా, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పి.మణిమారన్ వందన సమర్పణ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు



వీడియో కాన్ఫెరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

లేఅవుట్లలో పనులు వేగవంతం చేయండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో గృహనిర్మాణాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని ప్రధానంగా లేఅవుట్లలో పనులు వేగవంతం చేయాలని జిల్లాకలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు గహనిర్మాణ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 65202 గహనిర్మాణాలు జరుగుతున్నాయని, ఇందులో 17100 పూర్తి అయ్యాయని మిగతావి వివిధ దశలో జరుగుతున్నాయని వీటిని వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ సచివాలయాలలో తక్కువ నిర్మాణాలు జరుగుతున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లను అందుకు గల కారణాలను అడిగారు. లేఔట్లలో జరుగుతున్న నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఇంటి పట్టాలు ఇచ్చి నిర్మాణాలు చేయిస్తున్నారని దీని మీద ఫోకస్ పెట్టాలని అన్నారు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టాయని ఈ సమయంలో నిర్మాణాలు వేగవంతం చేసుకుని వేగంగా ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుంటే బాగుంటుందని సూచించారు. ఇప్పటివరకు 17100 నిర్మాణాలు పూర్తి అయ్యాయని మిగతా గహ నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ 3,500 ఇళ్ల స్థలాలకు సంబంధించి వివిధ రకాల సమస్యలు ఉన్నాయని 50% సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయని మిగతా వాటికి ప్రత్యామ్నాయ స్థలం కోసం చూడడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తోపాటు, హౌసింగ్ పీడీ పద్మనాభం లో పాల్గొన్నారు.

వీఆర్వోలపై పనిఒత్తిడి తగ్గించాలి



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వీఆర్వోలపై పని ఒత్తిడి తగ్గించాలని వీఆర్వోల సంఘ నాయకులు హేమచంద్ర అన్నారు. సోమవారం భోజన విరామ సమయంలో తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ వీఆర్వోలు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విధులు చేపట్టాలని.. ప్రభుత్వ సెలవు దినాల్లో పనులను చేయించరాదని డిమాండు చేశారు. అనంతరం తహసీల్దారు బెన్‌రాజ్ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వీఆర్వోలు రామకష్ణ, పయణి, బాబు, పునీత్, పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

పోటు నిర్మాణానికి దాతల సాయం

ప్రజాశక్తి- కార్వేటినగరం: స్కంధపుష్కరిణి సమీపంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో పోటు నిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి అన్నారు. సోమవారం నిర్మాణంలో ఉన్న పోటును దాతలు కలికిరి నారాయణరెడ్డి కుటుంబ సభ్యులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు మాట్లాడుతూ కంచిపీఠం శంకరాచార్యులచే ప్రతిష్ఠించబడిన సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో పోటు నిర్మాణం చేయడం విశిష్టమన్నారు. పలువురు దాతలు ఆలయ అభివద్ధికి కషి చేస్తున్నారని.. ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి ఆలయ అభివద్ధికి ఎండోమెంట్ శాఖ ద్వారా రూ.40 లక్షలు మంజూరు చేయించారని గుర్తు చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పోటు నిర్మాణ దాతలకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. వారి వెంట ఆలయ కమిటీసభ్యులు కుమారాచారి, పయణిరెడ్డి, నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వాలంటీర్లు బాధ్యతగా పనిచేయాలి



ప్రజాశక్తి-పాలసముద్రం: మండల పరిధిలోని వాలంటీర్లు ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు సక్రమంగా అందించాలని వైస్ ఎంపీపీ శేఖర్‌యాదవ్ తెలిపారు. సోమవారం పాలసముద్రం గ్రామ సచివాలయంలో సర్పంచ్ అయ్యప్ప ఆధ్వర్యంలో వాలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందించాలని సూచించారు. ప్రస్తుతం వర్షాలు కురిసే గ్రామాల్లో అక్కడక్కడ వర్షపు నీరు నిలిచిపోయాయని.. దోమల కారణంగా గ్రామాల్లోని ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాపోయారు. ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు గ్రామాల్లో పర్యటించి వర్షపు నీటి నిల్వలు లేకుండా చూడాలని.. బ్లీచింగ్ చల్లాలని సూచించారు. సాయంత్రం మలాథీన్ మందును పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పశువులకు వింత రోగాలు



ప్రజాశక్తి-పాలసముద్రం: మండలంలో వింత రోగాలతో పాడిఆవులు, మేకలు మతిచెందుతున్నాయి. పశు వైద్యాధికారులు అందుబాటులో లేకపోవడంతో వింత రోగాలు తట్టుకోక సుమారు 300లకు పైగా పాడి ఆవులు, మేకలు మండలంలో మతి చెందడంతో పాడిరైతులు ఆందోళనలో పడ్డారు. పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం చేస్తున్న కుటుంబాలు విలపిస్తున్నారు. పాడి పశువులకు వింత రోగాల సోకి చర్మంపై గడ్డలుగా కనిపించడంతోపాటు పగిలి రక్తం కారుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్య పరీక్షలు కోసం పశు వైద్యశాలకు వెళ్లినా పట్టించుకొనే వారు లేరని.. గ్రామ సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్‌లు సైతం పట్టించుకోవడం లేదు. కొందరైతే పశువులకు వచ్చిన వ్యాధి గురించి తమకు తెలియడం లేదని వాపోతున్నారు. రూ.50 వేలు అప్పుచేసి పాడి ఆవులు కొనుగోలు చేసిన వెంటనే రోగాలతో మృతిచెందడంతో పాడిరైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం



ప్రజాశక్తి-పులిచెర్ల: క్షయ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం పౌష్టికాహారంతో సాధ్యమవుతుందని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి తెలిపారు. కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో సోమవారం క్షయ వ్యాధిగ్రస్తులకు పీలేరుకు చెందిన దాత సుబ్బయ్య అందించిన రూ. 10 వేలు విలువైన పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్షయ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, క్షయ వ్యాధిగ్రస్తులు రోజూ పౌష్టికాహారం తప్పక తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యాధికారిణి జానకిరావు, ఈవో యుగంధర్, సర్పంచ్ షకూర్, ఎంపీటీసీ రెడ్డి బాబుల్లా, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, షౌకత్, దినకర్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎట్టకేలకు అంగన్‌వాడీ కేంద్రానికి దారి



ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: మండలంలోని యు.ఎం.పురం దళితవాడలోని అంగన్వాడీ కేంద్రానికి వెళ్లేందుకు దారిని కొంతమంది ఆక్రమించుకోవడంతో తరచూ ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై గతంలో పలుమార్లు అధికారులకు, రాజకీయ నాయకులకు తెలియజేసినా సమస్య పరిష్కారం కాలేదు. ఆక్రమించుకున్న వారు దౌర్జన్యానికి పాల్పడేవారు. ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రత్యేక చొరవతో ఆక్రమించుకున్న రోడ్డును వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. స్పందించిన ఎస్ఆర్ పురం తహసీల్దారు షబ్బీర్‌బాషా పోలీసులు, సర్పంచ్ సహకారంతో ఆక్రమించుకున్న స్థలాన్ని తొలగించి దారి సౌకర్యం కల్పించారు. ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి, అధికారులకు గ్రామస్థులు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ హరిత, కుప్పయ్య, ఆర్ఐ త్యాగరాజ్, సర్వేయర్ మురళీ, వీఆర్వో భరత్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు జనార్ధన్, బాల, అమృతరాజ్ పాల్గొన్నారు.

నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని గంగినాయనిపల్లి ఎస్సీ కాలనీలో ఇటీవల కురిసిన వర్షానికి విద్యుత్ స్తంభం పాడైంది. స్థానికులు ఏఈ హేమచంద్రుడుకి తెలపగా వెంటనే స్పందించి సర్పంచ్ రేణుక, శంకర్‌రెడ్డి సహాయంతో నూతన స్తంభం తెప్పించి సోమవారం ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో ఏఈ హేమచంద్రుడు, లైన్‌మెన్ కార్తీక్, సర్పంచ్ రేణుక, శంకర్‌రెడ్డి, శివకుమార్, మోహన్, గడ్డిండ్లు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల మంజూరు కోసం వినతి



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: తమకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని మండలంలోని కల్లూరుపల్లి గ్రామస్థులు సోమవారం తహసీల్దారు బెన్‌రాజ్‌కు వినతిపత్రం అందించారు. కల్లూరుపల్లి గ్రామంలో పూర్వీకుల నుంచి నివాసమున్నామని.. ప్రభుత్వం అందించే గహాలు మంజూరు కాలేదని.. ఇకనైనా అధికారులు గ్రామాల్లో సర్వే చేపట్టి అర్హులైన పేదలకు స్థలాలు, గహాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు వెంకటేష్, సెల్వి, వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వం కనుమరుగు ఖాయం

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పనున్నారని.. త్వరలోనే కనుమరుగు కావడం ఖాయమని గంగాధరనెల్లూరు నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ భీమనేని చిట్టి బాబునాయుడు అన్నారు. గంగాధరనెల్లూరు మండలంలోని నెల్లేపల్లె పంచాయతీలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రోడ్ల కూడలి వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారీ ఎత్తున టీడీపీ కార్యకర్తలు, మహిళలు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాయకులకు ఘన స్వాగతం పలికారు. గత ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక రూ.వెయ్యికే దొరికేదని.. ప్రస్తుతం దూరాన్ని బట్టి రూ.4 వేలు నుంచి రూ.6 వేలు చెల్లించాల్సి వస్తోందన్నారు. విద్యుత్తు ఛార్జీలను ఏడుదఫాలుగా పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు. గ్రామీణ ప్రాంతంలోని రోడ్లను కనీస మరమ్మతులు చేయకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందుల గురిచేస్తుందన్నారు. నిత్యావసరాల పెరుగుదల, బస్సు ఛార్జీల పెరుగుదల, మద్యం ధరల పెరుగుదలతో



పెద్దమిట్టిపల్లెలో మాట్లాడుతున్న భీమనేని చిట్టిబాబునాయుడు

ప్రజలపై భారీ భారం పడిందన్నారు. శాసనసభ ఎన్నికల్లో మరోమారు ప్రజలు టీడీపీ పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు స్వామి దాస్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ , జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, నేతలు కోదండరెడ్డి ,గిరిబాబురెడ్డి,తుకారాంరెడ్డి ,వెంకటేష్ యాదవ్, మునిరాజుల యాదవ్, జ్యోతి యాదవ్, చిట్టిరెడ్డి, దీపక్ నాయుడు, దేవరాజులు, లోకేష్ నాయుడు, నియాజ్‌అలీ, సుధాకర్ నాయుడు, జీవరత్నం, కొత్తపల్లి శంకర్ , గోపి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకుప్పం: మండలంలో టీడీపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కషి చేయాలని కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛారిజ పీఎస్ మునిరత్నం, మండలాధ్యక్షుడు ఆనందరెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్ నాయకుడు మునస్వామి, మాజీ ఎంపీపీ ఆంజనేయరెడ్డి పేర్కొన్నారు. సోమవారం టీడీపీ బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, క్లస్టర్ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికార పార్టీ పాలన, పథకాల్లో కోతలు, నిత్యావసర ధరల పెంపు, అభివద్ధి శూన్యం తదితర వాటిపై ప్రజలకు వివరించి చైతన్యం తీసుకురావాలన్నారు. గ్రామాల్లో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ప్రజల సమస్యలు నమోదు చేసుకోవాలన్నారు. నరసింహులు , గంట్లప్ప గౌడు , విజయ్ కుమార్‌రెడ్డి, వెంకటరమణ, మంజునాథ్, బాలరాజు, ఆదిల్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు రక్షిత

ప్రజాశక్తి-పెద్దపంజాణి: జాతీయ స్థాయిలో జరిగే వాలీబాల్ పోటీలకు మండలంలోని ముత్తుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని రక్షిత ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు చంద్రప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 17వ తేదీన కర్నూల్ జిల్లా ఆదర్శ విద్యామందిర్‌లో 9వ రాష్ట్ర స్థాయి టెన్నిస్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పోటీలలో ముత్తుకూరు పాఠశాల విద్యార్థిని రక్షిత అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైందని, డిసెంబర్ 22 నుంచి 25వ తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రంలోని కటక్ లో జరిగే పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. అలాగే డిసెంబర్ 17న కుప్పంలో జరిగిన పోటీలలో తొమ్మిదో తరగతి విద్యార్థిని జనని, వెంకటేష్ పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ ప్రకాష్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు మునికష్ణ విద్యార్థులను అభినందించారు.



రొంపిచెర్లలో క్రీడా విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలను ఎంపీపీ పురుషోత్తంరెడ్డి, జడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇబ్రహింఖాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దఢత్వాన్ని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయ్ శేఖర్ బాబు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



వైసీపీ ప్రభుత్వంతోనే పేదల అభివృద్ధి

ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పేదలు అభివద్ధి చెందుతున్నారని ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని 89 పెద్దూరు గ్రామపంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా.. లేదా ఆరా తీశారు. ప్రతి కుటుంబానికి వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారని వివరించారు. అర్హులందరికీ స్థలాలు కేటాయించి పక్క గహాలు మంజూరు చేసి నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం ననియాల గ్రామంలో నాడు- నేడు పనులకు గాను రూ.1.37 కోట్లతో పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ చేసి ప్రారంభించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేనప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జడ్పీటీసీ నితిన్‌రెడ్డి, మండల కన్వీనర్ బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ మల్లిక గోవిందప్ప, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు బర్కతుల్లా, నేతలు మంజునాథ్ రెడ్డి, సుగుణప్ప, ఎంపీడీవో రాధాకష్ణ, ప్రభుత్వ వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయం ఎంతో శ్రేయస్కరం

ప్రజాశక్తి -తొట్టంబేడు: ప్రకృతి వ్యవసాయం ఎంతో శ్రేయస్కరమని తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ మునిరత్నం నాయుడు చెప్పారు. తొట్టంబేడు, శ్రీకాళహస్తి మండలాల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నేతృత్వంలో సోమవారం పెద్దకనపర్తిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెద్దకనపర్తిలోని పట్టాభి సీతారామయ్య వరి పొలంలో 5వారాలుగా ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సోమవారం ఎఫ్ఎఫ్ఎస్ నిర్వహిస్తున్నామన్నారు. వరి పంటలో వచ్చే చీడ పీడలను గుర్తిస్తూ వాటి నివారణ సూచనలు, చిట్కాలు ఇస్తున్నామన్నారు. రసాయన మందులు లేని వ్యవసాయాన్ని లాభసాటిగా ఏ విధంగా చేయవచ్చోనని రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి 15 రోజులకు ఒకసారి జీవామృతం తయారీ చేసి పొలానికి పారిస్తూ రైతులకు రసాయనాలు అవసరం లేదని నిరూపిస్తున్నామన్నారు. జీవామృతంతో నిరుపయోగంగా ఉన్న భూమికి పూర్వవైభవం తీసుకుని రావచ్చన్నారు. మంచి ఆరోగ్యకరమైన ఆహారాన్ని పండించి తినవచ్చన్నారు. రైతులకు భవిష్యత్తులో ప్రకృతి వ్యవసాయమే శరణ్యమన్నారు. అందరూ ప్రకృతి వ్యవసాయం చేస్తూ...భావి తరాలకు మంచి భూమిని, ఆరోగ్యాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ కె..హేమలత, మండల యాంకర్ పి. వెంకటేశ్వర్లు, సౌందర్య, బాబు మనోహర్ రెడ్డి, రామకృష్ణయ్య, దనంజయులు, భ్రమరాంబ, గ్రామ స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

-ఎంవీఐ దామోదర నాయుడు

ప్రజాశక్తి- తొట్టంబేడు: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని శ్రీకాళహస్తి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరు దామోదరనాయుడు చెప్పారు. తొట్టంబేడు మండల పరిధిలోని ఈదులగుంట కాలనీ వద్ద ఉన్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం ట్రాఫిక్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దామోదరనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ట్రాఫిక్ ఏఎస్ఐ రియాజ్ బాషా, పాఠశాల ప్రిన్సిపాల్ రమణ, ఏజీఎం శ్రీని వాసులు, డీన్ కేదార్ నాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పట్టుదలతో ఉన్నత శిఖరాలకు..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కృషి, పట్టుదల, అంకితభావం ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహించడం కష్టమేం కాదని స్కిమ్స్ బి-స్కూల్ అధినేత మిద్దెల హరి అన్నారు. శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి సమీపంలో ఉన్న స్కిమ్స్ బి-స్కూల్లో సోమవారం నుంచి ఎంసీఏ, ఎంబీఏ కోర్సులను ప్రారంభించారు. నూతనంగా అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు కళాశాలకు సంబంధించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. నూతనంగా అడ్మిషన్లు పొందిన విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటూ శుభా కాంక్షలు తెలియజేశారు. మాజీ ప్రిన్సిపాల్ రఘురామిరెడ్డి, ప్రొఫెసర్ రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గీతాదేవి పాల్గొన్నారు.

ప్రభుత్వం న్యాయం చేయాలి

ప్రజాశక్తి-ఏర్పేడు: మాండూస్ తుపాను కారణంగా చింతలపాలెం ఎస్టీలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తలారి బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను వల్ల చింతలపాలెం ఎస్టీ కాలనీలోని రోడ్లలో ఇళ్లల్లో నీళ్లు ఉండటం వల్ల కాలనీవాసులు ఇబ్బందులుపడుతున్నారు. వారికి జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కలపాటి గురవమ్మ, నివాసులు పాల్గొన్నారు.

ఆలయ కుంభాభిషేకానికి రూ. 20,116 విరాళం

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ : రూరల్ మండలం లోని తడుకు పంచాయతీ, మిట్టపాళ్యం స్థిర నివాసి, హైదరాబాదులో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త గౌరవ కొండేటి రామ్మూర్తి మిట్టపల్లూరు సీతారాముల ఆలయ కుంభాభిషేకం సందర్భంగా తనవంతుగా రూ.20116 లను విరాళాలుగా ఇచ్చి తన దాతృత్వాన్ని తన ప్రాంతం పట్ల ప్రేమను చాటారు. ఈ సందర్భంగా మెట్టుపల్లూరు గ్రామ ప్రజలు, ఆలయ నిర్వాహకులు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థి దశ నుంచే గీతాపఠనం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : విద్యార్థి దశ నుంచే భగవద్గీత పఠనం చేయాలని శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి అన్నారు. స్థానిక శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పలువురు విద్యార్థులకు భగవద్గీత గ్రంథాలను అందజేశారు. భగవద్గీతను చదవడం, దాన్ని అవగాహన చేసుకోవడం ద్వారా వ్యక్తి సన్మార్గంలో నడిచేందుకు దోహదపడుతుందని తెలిపారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో కార్వేటినగర్ రోడ్డు గల డాక్టర్ వైఎస్ఆర్ సమావేశం మందిరంలో నేడు మంగళవారం ఉదయం 11 గంటల వరకు మున్సిపల్ ఛైర్మన్ ఏ.హరి, వైస్ ఛైర్మన్‌లు ఆధ్వర్యంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ కేఎల్ఎం రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ ప్రత్యేక సమావేశ కౌన్సిలర్లు. కో-ఆప్షన్ మెంబర్లు, సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొనాలని తెలిపారు.

పండ్లు,దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-పాకాల: సెమీ క్రిస్మస్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సోమవారం పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. కావలివారిపల్లి, రాములవారి గుడి అభివృద్ధికి పదివేల నూట పదహారు రూపాయలు విరాళం అందజేశారు. మండలంలోని గానిగపెంట, మణిపురెడ్డిపల్లి ఎస్టీ కాలనీ, పాకాల క్వార్టర్స్, పరిసర గ్రామాలలోని పేదలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవసహాయం, మురళి రెడ్డి, గజ, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలించండి

ప్రజాశక్తి-నాయుడుపేట: మార్చి 2023 సం"లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఇప్పటి వరకు నమోదైన ఓట్ల జాబితాను మరోసారి సరిచూడాలని నాయుడుపేట యూటీఫ్ నాయకులు నాయుడు పేట సీపీఎం నాయకులు శివకవి, ముకుంద ఆధ్వర్యంలో నాయుడుపేట తహశీల్దార్ ఏ.రాజేంద్రకు వినతిపత్రం ఇచ్చారు. ఈ ఓట్ల జాబితాలో జరిగిన అవకతవకలను సరిచేయాలని అక్రమాలకు తావివ్వకుండా బోగస్ ఓట్లను కనుగొని ఏరిపారేయవలసిందిగా కోరారు. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం తహశీల్దార్ పరిధిలో మరోసారి జాబితాలోని ఓటర్లను పీఎఫ్, ఈపీఎఫ్ లేదా బ్యాంకు ద్వారా చెల్లించిన జీతాల వివరాలు పరిశీలించి సరైన ఓటర్లను గుర్తించాలని తహశీల్దార్‌ని వారు కోరారు. యూటీఫ్ రాజశేఖర్, శేఖర్, సుబ్బారావు, గోవర్ధన్ రెడ్డి, శంకరయ్య, రమేష్ రెడ్డి, చిరంజీవి పాల్గొన్నారు.

క్రైం వార్తలు

నాటుసారా స్వాధీనం.. వ్యక్తి అరెస్టు



పులిచెర్ల-ప్రజాశక్తి: పులిచెర్ల మండలంలో సోమవారం నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి పది లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు కల్లూరు ఎస్సై రవిప్రకాష్‌రెడ్డి తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు సోమవారం ఎస్సై తన సిబ్బందితో 102 ఈ.రామిరెడ్డిగారిపల్లి శ్రీరాములు గుడి వద్ద కాపు కాస్తుండగా సారా తీసుకెళుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన ఈశ్వర్‌నాయక్ పీలేరులో నాటుసారాను తక్కువ ధరకు కొనుగోలు చేసి102 ఈ.రామిరెడ్డిగారిపల్లి చుట్టుపక్కల విక్రయిస్తున్నట్లు తేల్చారు. 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దాడుల్లో పోలీసులు రషీద్, ఫైజుద్దీన్, సురేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ చోరీలపై ఏఈకి ఫిర్యాదు



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలో ఎం.కొత్తూరు గడ్డూరు, తీర్థం, కంభంపల్లి పంచాయతీలలో ఏడు విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురయ్యాయని రైతులు రాష్ట్ర వైసీపీ కార్యదర్శి కష్ణమూర్తి సమక్షంలో ఏఈ హేమచంద్రుడుకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎస్సై వెంకటనరసింహులు దృష్టికి తీసుకెళ్లారు. చోరీలపై గ్రామాల్లో నిఘా ఉంచి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ చంద్రమౌళి, అలియా(రాజారెడ్డి), శైలేష్, చక్రవర్తి, రెడ్డి వీనస్, పాల్గొన్నారు.

ఘనంగా చల్లా పుట్టినరోజు వేడుకలు



ప్రజాశక్తి-రొంపిచెర్ల: పుంగనూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి జన్మదినోత్సవ వేడుకలు సోమవారం ఆయన స్వగ్రామమైన బొమ్మయ్యగారి పల్లెలోని స్వగహంలో ఘనంగా జరిగాయి. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసేందుకు పుంగనూరు నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల నుంచి, ఇతర ప్రాంతాల నుంచి టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

గంజాయి వద్దు.. విద్యార్థుల భవిష్యత్తు ముద్దు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తెలుగు యువత ఆధ్వర్యంలో టిఎన్ఎస్ఎఫ్ యువత విద్యార్థులలో డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పిస్తూ సోమవారం చిత్తూరు నగరంలో ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకి దేశభవిష్యత్తుకి నావికులుగా మారాల్సిన యువతరం ప్రమాదకరరీతిలో మత్తువైపు మగ్గు చూపుతున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ దొరకటం వలన యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. నేడు ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక మత్తుమందు రవాణా చేస్తూ దొరికిపోతున్నారని, కఠినమైన మాదకద్రవ్య కేసులో చిక్కుకొని జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని లక్షల కేజీల గంజాయి పక్క రాష్ట్రానికి తరలించడమే కాక మన రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో గంజాయి దొరుకుతోందన్నారు. రాష్ట్రంలోని డ్రగ్స్ మాఫియాను రాష్ట్రం నుంచి తరిమికొట్టే దాకా అందరం కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షుడు కాజురు రాజేష్, నాయకులు వరుణ్, మంజూస్, యువరాజ్, దిలీప్, హేమరాజు నాయుడు, రాంప్రసాద్, గౌస్, యువరాజ్, మనీ, తదితరులు పాల్గొన్నారు.

గంగినాయనిపల్లిలో 'ఫ్యామిలీ ఫిజీషియన్' సేవలు



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంగినాయనిపల్లి గ్రామంలో డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా వైద్య సేవలు నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రం, పాఠశాల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. మంచానికి పరిమితమైన వారిని ఇంటి వద్దకే వెళ్లి పరామర్శించి వైద్యం అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీదేవి, ప్రతిమ, ఏఎన్ఎం నాగేశ్వరమ్మ, ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం



ప్రజాశక్తి-శాంతిపురం: రాళ్లబూదుగూరు పోలీస్ స్టేషన్‌లో ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన 10 మోటారుసైకిళ్లు, ఓ ఆటోలను ఈనెల 20వ తేదీన మంగళవారం వేలం వేయనున్నట్లు ఎస్సై మునస్వామి తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు తీసుకొని రూ.5 వేలు డిపాజిట్ కట్టాలని కోరారు.

శ్రీదనమల్లిలో 'ఇదేం ఖర్మ..మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి -దొరవారిసత్రం : మండల పరిధిలోని శ్రీధనమల్లి గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి వారి అధ్యక్షతన దొరవారిసత్రం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసరావునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు రైతులకు చేసిన ఖర్మ పనులను కరపత్రాల ద్వారా వారికి అందిస్తూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు జకరయ్య సూళ్లూరుపేట నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షబ్బీర్ బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు మరియు మండల నాయకులు కృష్ణమూర్తి ఉదయ్ ప్రసాద్ నాయుడు బాబు నాయుడు పురుషోత్తం మండల యూత్ ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాగయ్య నాయుడు రామకృష్ణ నాయుడు పాల్గొన్నారు.

